

బాలానగర్‌లో ఓటర్లను అభ్యర్థిస్తున్న వైస్ ఎంపీపీ వెంకటాచారి



మిడ్జిల్ : తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఊర్కొండ : ప్రచారం చేస్తున్న నాయకులు

# కాంగ్రెస్‌వి బూటకపు హామీలే..

- వైస్ ఎంపీపీ వెంకటాచారి
- గ్రామాల్లో జోరుగా ప్రచారం

బాలానగర్, అక్టోబర్ 31 : కాంగ్రెస్‌వి బూటకపు హామీలేనని, కర్ణాటకలో కూడా ఇలానే హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని వైస్ ఎంపీపీ వెంకటాచారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పలు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని చిన్నరేవల్లిలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు రవికుమార్, సూరిముదిరాజ్, సుధాకర్, యాదయ్య, రాహుల్, ఆదిత్య, అశోక్, నర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణయ్య, రాజు, కిరణ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మయ్య, రాములు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో లక్ష్మారెడ్డిని గెలిపించాలి

రాజాపూర్, అక్టోబర్ 31 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తును గుర్తించుకోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాయపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే పేదలందరికీ మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, ఏఎంసీ డైరెక్టర్ మల్లేశ్, శ్రీనివాస్, శేఖర్, సత్యయ్య, రమేశ్‌నాయక్, మహేశ్ గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటు వేయాలి

మిడ్జిల్, అక్టోబర్ 31 : రాష్ట్రంలో అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, నాయకుడు సుధాబాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మర్లబావితండా, పెద్దగుండ్లతండా, వల్లబురావుపల్లి, బోయిన్‌పల్లి, వాడ్యాల్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. వాడ్యాల్, మర్లబావితండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్‌ను మరోసారి అదరించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జంగిరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, యాదయ్య, ఎల్లయ్యయాదవ్, భాస్కర్, బుచ్చయ్య, వెంకటయ్య, అయ్యప్పరెడ్డి, భాస్కర్‌నాయక్, లక్ష్మణ్‌పవర్, విజయ్‌నాయక్, నర్సింహ, భీమ్‌రాజు, నవీనాచారి, రాము, రఘు, తిరుపతినాయక్, గోపాల్, జగన్ గౌడ్, చంద్రయ్యగౌడ్ పాల్గొన్నారు.



రాజాపూర్ : రాయపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

### కారునే మళ్లీ గెలిపించుకుందాం..

ఊర్కొండ, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మళ్లి కారు గుర్తునే గెలిపిద్దామని నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ అన్నారు. మండలంలోని రెవల్లిలో జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మండల నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులను కోరుతున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీటీసీ అమరేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ రాధ, నాయకులు సాంభశివుడు, జనార్దన్‌రెడ్డి, జంగయ్య, వీరారెడ్డి, గిరినాయక్ పాల్గొన్నారు.

# మా ఓట్లన్నీ బీఆర్ఎస్ పార్టీకే..

- కుర్వగడ్డపల్లి, ఆలూర్ గ్రామస్తుల తీర్మానం
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి మద్దతు పలికిన గ్రామస్తులు

జడ్చర్లటౌన్, అక్టోబర్ 31 : మా గ్రామంలో ఇతర పార్టీల వాళ్లు ప్రచారం చేసినా ప్రయోజనంలేదు.. మా ఓట్లన్నీ బీఆర్ఎస్ పార్టీకే.. మా మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికే అంటూ జడ్చర్ల మండలంలోని కుర్వగడ్డపల్లి, ఆలూర్ గ్రామస్తులు తీర్మానం చేశారు. కుర్వగడ్డపల్లి, ఆలూర్ గ్రామస్తులు మంగళవారం జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. 9 ఏండ్లలో తమ గ్రామంతోపాటు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అందుకే తామంతా బీఆర్ఎస్ పార్టీకే మరొసారి మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే అన్ని గ్రామాలు బాగుపడ్డాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. పనిచేసే ప్రభుత్వానికి గుర్తించి మద్దతు పలుకుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు అని చెప్పారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరిన గ్రామస్తులు

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో చేరికలు

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన మహేందర్‌రెడ్డి, జావెద్, రామకృష్ణ ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అలాగే మండలంలోని ఆలూర్, కుర్వగడ్డపల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

# బీఆర్ఎస్‌కు అదనపు బలం

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎర్రశేఖర్ తోడు
- 'గులాబీ' గెలుపునకు లైన్ క్లియర్
- డిపాజిట్లు గల్లంతు కానున్నాయని ప్రతిపక్షాల్లో గుబులు

జడ్చర్లటౌన్, అక్టోబర్ 31 : జడ్చర్ల నియోజకవర్గంలో ఆ ఇద్దరు నేతలిద్దరూ ఒకే పార్టీలో ఉన్నారు.. ఇక బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు తిరుగు లేదంటూ చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం వచ్చింది. ఇప్పటికే నియోజకవర్గంలో 9 ఏండ్ల కాలంలో జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్ని విధాల అభివృద్ధి పనులు చేశారు. అంతేకాకుండా అన్ని వర్గాలకు సన్నిహితంగా ఉంటూ తిరుగులేని శక్తిగా ఎదిగిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి తోడుగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ కావడంతో ప్రత్యర్థి పార్టీలకు గుబులు మొదలయ్యింది. 2009 సంవత్సరంలో అప్పట్లో టీఆర్ఎస్, టీడీపీ పొత్తులో ఎర్రశేఖర్‌కు జడ్చర్ల టికెట్ కేటాయించడం జరిగింది. అప్పట్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దగ్గరుండి ఎర్రశేఖర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. ఇప్పుడు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఇప్పటికే మంచి పట్టు ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎర్రశేఖర్ తోడుకావడం బీఆర్ఎస్ పార్టీకి మరింత అనుకూలంగా మారనుంది. అంతేకాకుండా నియోజకవర్గంలోని బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం పెద్ద ఎత్తున్న ఎర్రశేఖర్ వెంట బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో లక్ష్మారెడ్డి గెలవనున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక్కొక్కరు కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి వెళ్తుండడంతో ఆ పార్టీలు అయోమయంలో పడ్డాయి. రానున్న రోజుల్లో ప్రతిపక్ష పార్టీలకు పోలింగ్ ఏజెంట్లు దొరికే పరిస్థితి ఉండకపోవచ్చని చర్చ జరుగుతుంది.

# ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు

బాలానగర్, అక్టోబర్ 31 : రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్ణం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్‌నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులందరూ ఏదో ఒక పథకం పొందుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పేదల సంక్షేమమే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డికి కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, బీఆర్ఎస్ యూత్ వింగ్ మండల ప్రధాన కార్యదర్శి సూరి, గ్రామాధ్యక్షుడు రవికుమార్, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు, మాజీ డైరెక్టర్ సుధాకర్, యాదయ్య, ఆదిత్య, రాహుల్, మాధవి, అలివేలు, పద్మ, శోభ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు

### ఏఆర్‌వోలు, ఎంసీసీ టీంలతో అదనపు కలెక్టర్ సమావేశం

జడ్చర్ల, అక్టోబర్ 31 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభంకానుండడంతో మంగళవారం జడ్చర్లలో ఏఆర్‌వోలు, ప్లైయింగ్‌స్కాడ్, ఎంసీసీ టీంలతో అదనపు కలెక్టర్, జడ్చర్ల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించేలా చూడాలన్నారు. నామినేషన్ ప్రక్రియ పూర్తికాగానే అభ్యర్థులు ఉచితాలు ఇవ్వడం, గిఫ్టులు పంపిణీ జరుగుతుందని అటువంటి వాటిపై నిఘా పెట్టాలని సూచించారు. ప్రతిఒక్కరూ తమకు అప్పగించిన విధులను విధిగా నిర్వర్తించాలని సూచించారు.

### జడ్చర్లలో ఎస్పీ పరిశీలన

జడ్చర్లటౌన్, అక్టోబర్ 31 : జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తా, నేతాజీ చౌరస్తాల్లో మంగళవారం ఎస్పీ హర్షవర్ధన్ పరిశీలించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ జడ్చర్లలో కార్నర్ మీటింగ్ చేపట్టనున్న నేపథ్యంలో భద్రతపరమైన అంశాల నిమిత్తం ఎస్పీ సందర్శించారు. కార్నర్ మీటింగ్ జరిగే ప్రదేశంలో పోలీసుల బందోబస్తునుద్దేశించి స్థానిక పోలీసు అధికారులకు సూచనలు చేశారు.